ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 28.09.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో పొదుపు ఉద్యమం ప్రారంభమైందని, స్వదేశీ నినాదాన్ని జీవన విధానంగా దేశ ప్రజలు స్వీకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. పంటల ఉత్పాదకత, ఉత్పత్తుల విలువ పెంచడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన ఉపకరిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

3. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల్లో జరగనున్న ఉపఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులను నియమించింది.

4. ఆరుగ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారకరావురావు అన్నారు.

MANKIBAT

జీఎస్టీ సంస్కరణలతో దేశంలో పొదుపు ఉద్యమం ఆరంభమైందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. స్వదేశీ నినాదాన్ని జీవన విధానంగా ప్రతిఒక్కరూ స్వీకరించాలని ఆయన ఆకాంక్షించారు. మన్ కీ బాత్ 126వ సంచికలో ఈరోజు ఆకాశవాణి ద్వారా తన మనోభావాలను దేశ ప్రజలతో మోదీ పంచుకున్నారు. వోకల్ ఫర్ లోకల్ భావజాలాన్ని స్ఫూర్తిమంత్రంగా స్వీకరించాలని, దేశంలో తయారయ్యే వస్తువులు వినియోగించడం ద్వారా తయారీదారులకు ఆసరాగా నిలవాలని ప్రధానమంత్రి అన్నారు.

BYTE- GST స్వదేశీ

అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఖాదీ దుస్తులు ధరించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాల్లో ఖాదీ దుస్తుల పట్ల ప్రజల్లో ఆదరణ పెరిగిందని.. దీని వల్ల చేనేత రంగానికి చేయూత లభించిందని ఆయన అన్నారు. చేనేతలు, హస్తకళలు, మన సంస్కృతి సంప్రదాయాలను ఆవిష్కరిస్తాయని వీటిలో సరికొత్త ఆవిష్కరణల ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ప్రధానమంత్రి అన్నారు.

BYTE: ఖాధీ

ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని     నింపుతోన్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆ సంస్థ చేస్తోన్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. 1925 సంవత్సరంలో విజయదశమి రోజు ప్రారంభమైన  RSS, శతాబ్దకాలంగా తన ప్రయాణాన్ని అవిశ్రాంతంగా కొనసాగిస్తోందన్నారు.

స్వచ్ఛంద సేవకు పునరంకితమవుతున్న RSS సంస్థకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

BYTE: RSS

కళ,సాహిత్యం, సంస్కృతికి ఎల్లలు లేవని అవి విశ్వజనీనమైనవని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పారిస్ లోని సౌంత్ఖ మండప అనే సాంస్కృతిక సంస్థ భారతీయ సంప్రదాయ శాస్త్రీయ నృత్యానికి విశేషమైన ప్రాచుర్యాన్ని కల్పిస్తుందని ఆయన ప్రశంసించారు. ఆ సంస్థ 50 వసంతాలు పూర్తిచేసుకుని విదేశాల్లో భారతీయ కళలు ఔన్నత్యాన్ని చాటుతోందన్నారు.

BYTE: కళలు

రాబోయే పర్వదినాల సందర్భంగా దేశప్రజలందరూ తమ గృహాలను అందంగా తీర్చిదిద్దుకుంటారు. అయితే పరిశుభ్రత అనేది ఇంటికే పరిమితం కారాదని, వీధి, గ్రామం, సమాజం, ఇలా అంతటా పరిశుభ్రతను బాధ్యతగా స్వీకరించాలని స్వచ్ఛ భారత్ సాకారానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రధానమంత్రి కోరారు.

BYTE: స్వచ్ఛత

మన్ కీ బాత్ స్పందన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనను తెలియజేశారు.

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పునఃప్రసారమవుతుంది

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన

ఉత్పాదకత పెంపు పంట మార్పిడి నీటి పారుదల ఉత్పత్తుల విలువ పెంచే ప్రాసెసింగ్ వంటి అంశాలకు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన ఉపకరిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలోని నారాయణపేట, గద్వాల, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాలు ఈ పథకం అమలుకు ఎంపికయ్యాయని ఆయన వెల్లడించారు. ఈ నాలుగు జిల్లాలకు 960కోట్ల రూపాయల వార్షిక వ్యయంతో ఆరేళ్లపాటు కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని మంత్రి అన్నారు.

DESK

అసెంబ్లీ ఎన్నికలకు పరిశీలకులు

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల్లో జరగనున్న ఉపఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులను నియమించింది. మొత్తం 470 మంది అధికారులు పరిశీలకులుగా వ్యవహరిస్తారని.. సీఈసీ పేర్కొంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి బీఆర్ఎస్ నుంచి దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్ సతీమణి సునీత పోటీ చేయనుండగా.. ఇతర పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

DESK

KTR

ఆరుగ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ కార్యనిర్వహాక అధ్యక్షుడు కే. తారకరావురావు అన్నారు. ఈరోజు సాయంత్రం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలో జరిగిన జనగర్జన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. నిరుద్యోగ భృతి, ఫీజురియింబర్స్ మెంట్, 2 లక్షల ఉద్యోగాల కల్పన, అంగన్వాడీ, ఆశావర్కర్ల వేతనాల పెంపు వంటి విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మద్దతు తెలిపి.. కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కే.తారక రామారావు పేర్కొన్నారు.

DESK

గ్రూప్-2 ఫలితాలు

తెలంగాణలో గ్రూప్-2 తుది ఫలితాల   ను టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. మొత్తం 782 పోస్టులకు నాలుగు విడతల్లో అధికారులు సర్టిఫికేట్ల వెరిఫికేషన్ నిర్వహించారు. 18 రకాల గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ వెల్లడించింది.

DESK

ఫిరాయింపు ఎమ్మెల్యేలు

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిర్యాదు నేపథ్యంలో రేపటి నుంచి విచారణ ప్రారంభం కానుంది. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి షెడ్యూల్ ను విడుదల చేశారు. రేపు నలుగురు ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు.

DESK

కొండారెడ్డి పల్లె

రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డి పల్లెలో 134 కోట్ల రూపాయల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

PTC, నాగర్ కర్నూలు